# ఎన్ఎఫ్టిఇకి రెండో గుర్తింపు యూనియన్ హోదా వచ్చిందా?
# అనవసరమైన హంగామా

బిఎస్ఎన్ఎల్ మేనేజ్మెంటు ఉత్తర్వు నెం. బిఎస్ఎన్ఎల్/39-2/ఎఫ్.ఆర్./2011, తేది 5.1.2012 ద్వారా ఇటీవల ఒక లేఖ ఇచ్చింది. ఈ ఉత్తర్వులను గతంలోని తన ఉత్తర్వులు బిఎస్ఎన్ఎల్/39-2/ఎస్.ఆర్./2007, తేది 2.8.2007 మరియు 3.9.2007 మరియు బిఎస్ఎన్ఎల్/7-1/ఎస్.ఆర్./2009, తేది 18.2.2009 ఉటంకిస్తూ మరోసారి బిఎస్ఎన్ఎల్ ఈ తరహా ఉత్తర్వులు ఇచ్చింది.

పై ఉత్తర్వులన్నీ ప్రస్తుతం గుర్తింపు ఉన్న యూనియన్కు అదనంగా రెండవ గుర్తింపు యూనియన్ ఇవ్వటానికి సంబంధించినవి కావు. గుర్తింపు లేని యూనియన్లు తమ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఏం చెయ్యాలి, సంస్థలో పారిశ్రామిక శాంతి ఎలా ఉంచాలి అన్న అంశాలపై ఇచ్చిన ఉత్తర్వులు.

5.1.2012 తేదీన ఇచ్చిన ఉత్తర్వులలో నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల యొక్క సమస్యలపై చర్చించే హక్కు గుర్తింపు పొందిన యూనియన్కే వుందని చాలా స్పష్టంగా పేర్కొనబడింది. అయితే గుర్తింపు లేని యూనియన్లు లేవనెత్తిన ఏదైనా అంశం ముఖ్యమైనదని, చర్చించదగ్గదని మేనేజ్మెంటు భావించిన పక్షంలో గుర్తింపు లేని యూనియన్తో సాధారణ చర్చలు జరిపే హక్కు మేనేజ్మెంటుకు వున్నదని ఈ ఉత్తర్వులో పేర్కొనబడింది. అధికారిక చర్చలు, గుర్తింపు లేని యూనియన్లతో జరుగవు. మేనేజ్మెంటు సాధారణంగా ఎవరితోనైనా కలిసి చర్చించవచ్చు. ఇందులో కొత్త విషయం ఏమీలేదు.

అయితే తమ క్యాడర్ను ఉత్తేజపర్చడం కోసం ఎన్ఎఫ్టిఇ తనకు గుర్తింపు వచ్చినట్లుగా ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ప్రస్తుత గుర్తింపు యూనియన్ గుర్తింపు సమయం పూర్తయ్యేదాకా మరే ఇతర యూనియన్కీ గుర్తింపు రాదు. రెండేళ్ళ గుర్తింపు కాలం ముగిసిన తర్వాత జరిగే ఎన్నికలలో మాత్రమే ఈ రకమైన మార్పు జరిగే అవకాశం వుంటుంది.

మొదటి యూనియన్ గుర్తింపు ఎన్నికల సమయంలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ 15% దాటి ఓట్లు వచ్చిన యూనియన్లన్నింటికీ గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేసింది. కానీ అప్పట్లో ఎన్ఎఫ్టిఇ ఈ ప్రతిపాదనని వ్యతిరేకించింది. మొదటి వెరిఫికేషన్లో గుర్తింపు సాధించిన ఎన్ఎఫ్టిఇ ఒక్కటే గుర్తింపు యూనియన్గా వుంది. అప్పట్లో 30% పైగా ఓట్లు సాధించినా బిఎస్ఎన్ఎల్ఇయుకు రెండవ యూనియన్ గుర్తింపు రాలేదు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఎ.పి. సర్కిల్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 15% దాటి ఓట్లు వచ్చిన యూనియన్లకి గుర్తింపు ఇవ్వాలని రిట్ పిటిషన్ వేసింది. అయితే రెండవ వెరిఫికేషన్లో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ను గుర్తింపు వచ్చిన తర్వాతనే ఎన్ఎఫ్టిఇ రెండవ గుర్తింపు యూనియన్ హోదా కోసం డిమాండ్ చేస్తోంది.

సెప్టెంబరు 2011లో జైపూర్లో జరిగిన బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశాలలో యూనియన్ల గుర్తింపు అంశంపై విస్తృత చర్చ జరిగింది. దామాషా ఓట్ల ప్రాతిపదికన గుర్తింపు మంజూరు వుండాలని నిర్ణయం జరిగింది. దరిమిలా 28.12.2011న మేనేజ్మెంటుకు బిఎస్ఎన్ఎల్ఇయు గుర్తింపు మంజూరుకు సంబంధించిన నిబంధనలలో మార్పు చేయాలని కోరింది.

నూతన గుర్తింపు నిబంధనలను రూపొందించడానికి అన్న యూనియన్లతో మేనేజ్మెంటు మీటింగు నిర్వహించాల్సి వుంది. అమలులో వున్న విధానం ప్రకారం ప్రస్తుత విధానంలో ఎలాంటి మార్పు చేయాలన్నా అన్ని యూనియన్లూ అంగీకరించాల్సి వుంటుంది. అలాగే ఇటీవల కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసిన సర్క్యులర్ నెం. విల్-52025/5/2011-ఐ.ఆర్. (ఐఎంపి-1), తేది 8.4.2011 ప్రకారం కేంద్ర ట్రేడ్ యూనియన్లన్నింటితో విస్తృత చర్చలు జరిపి ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సు ద్వారా కోడ్ ఆఫ్ డిసిప్లిన్కు చేయాల్సిన మార్పులపై తుది ఇర్ణయం తీసుకోవాల్సి వుంది.

కనుక దామాషా ప్రాతిపదికన యూనియన్ల గుర్తింపు జరగాలన్న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతిపాదన అమలు కావాలంటే బిఎస్ఎన్ఎల్లోని అన్ని యూనియన్లూ అంగీకరించాల్సి వుంది. లేదా ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సు జరిగినపుడు యూనియన్ల గుర్తింపు పద్ధతిపై ఏకాభిప్రాయం రావాల్సి వుంది. అప్పటిదాకా ప్రస్తుతం వున్న మెజారిటీ యూనియన్ గుర్తింపు విధానం కొనసాగుతుంది.

దరిమిలా గుర్తింపు విధానాలలో ఎలాంటి మార్పులూ లేకుండా బిఎస్ఎన్ఎల్లో రెండవ యూనియన్ గుర్తింపు యూనియన్ హోదా ఇవ్వడం సాధ్యం కాదు.

కనుక ఎన్ఎఫ్టిఇ తనకు రెండవ యూనియన్ హోదా వచ్చిందని చేస్తున్న ప్రచారం అనవసరమైన హంగామా తప్ప ఇంకేమీ కాదు.

10-1-2012 **బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**

హైదరాబాద్ **ఆంధ్రప్రదేశ్ సర్కిల్**